ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 09.07.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మాదక ద్రవ్య రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

2. ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో రేపు జరగబోయే రైతు ఆశీర్వాద సభకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి.

3. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలతో నష్టపోయిన సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు చెప్పారు.

**4.** నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో వారం రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**గవర్నర్ - వరంగల్**

మాదక ద్రవ్య రహిత భారత్, తెలంగాణ నిర్మాణం మనందరి బాధ్యత అని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన పోస్టర్లను ఆయన ఈరోజు హనుమకొండలో ఆవిష్కరించారు. మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం విద్యార్థులు , యువతతో ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కింద అవగాహన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ఎస్సి, గిరిజనాభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**పీటీసీ – వరంగల్**

**ముఖ్యమంత్రి పర్యటన**

ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో రేపు రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజర య్యే ఈ బహిరంగ సభకు జరుగుతున్న ఏర్పాట్లపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులతో ఈరోజు సమీక్షించారు. ఈ సభకు తరలివచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదుకుకాకుండా చూడాలని ఆదేశించారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం రికార్డు సమయంలో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలకు జమ చేసిందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

**పీటీసీ – ఖమ్మం**

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కర్వేన రిజర్వాయర్ వరకు నీటిని తీసుకొస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామి ఇచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని దుప్పల్లి గ్రామంలో మంత్రి, వాకిటి శ్రీహరితో కలిసి గత రాత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. మంత్రి శ్రీహరి మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి ప్రభుత్వం ఇందిరమ్మ పథకం కింద పక్కా ఇళ్లు అందజేస్తోందని చెప్పారు.

**పీటీసీ – మహబూబ్ నగర్**

**మహిళాశక్తి చీరలు**

రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ పథకానికి సంబంధించి ప్రభుత్వం మొదటి విడతగా 142.54 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. ఈ ఏడాది కోటి మంది మహిళలకు చిలక పచ్చ రంగు చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించగా, అందుకు 450 కోట్ల రూపాయలు అవసరమవుతాయని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ప్రతిపాదనలు పంపింది. ఆ మేరకు తొలివిడత నిధులు మంజూరయ్యాయి.

డెస్క్

**యూరియా**

రాష్ట్రంలోని రైతులు యూరియా కోసం  మీ-సేవా కేంద్రాల ద్వారా బుక్ చేసుకోవచ్చన మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు. రైతులు నామమాత్రం సేవా రుసుం 10 రూపాయల చెల్లించడం ద్వారా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు.     యాప్ లో నమోదు చేసుకోలేని రైతులకు ఇది సులువైన మార్గమని చెప్పారు. రైతులకు రాయితీపై యూరియా అందుబాటును సులభతరం చేసే క్రమంలో  ప్రభుత్వం  ఈ నిర్ణయం తీసుకుందని  తెలిపారు.

డెస్క్

**రామచందర్ రావు**

గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యంతో  నష్టాలను ఎదుర్కొంటున్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వమే పటిష్ట పరుస్తుందని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు          రామచందర్ రావు చెప్పారు. తాడిచర్ల-2 బొగ్గుగని తమ పార్టీ కృషితోనే సింగరేణికి దక్కిందని , కానీ, కాంగ్రెస్ పార్టీ ఆ ఘనత తమదిగా చెప్పుకుంటోందని అన్నారు. అదే నిజమైతే          ,  మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని పదేళ్ల యూపీఏ ప్రభుత్వం దానిని ఎందుకు సాధించలేకపోయిందని ఆయన నిన్న హైదరాబాద్ లో ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సత్వరం మరమ్మతుల చేపట్టి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని రామచందర్ రావు కోరారు. కాగా     ,  తాడిచర్ల బొగ్గుగని అంశంపై ఉప   ముఖ్యమంత్రి స్పందిస్తూ , కేంద్ర బొగ్గు ,  గనుల శాఖ  2013 సెప్టెంబర్ 16వ తేదీనే  ఉత్తర్వులు జారీ చేసిందని ,  ప్రస్తుత కేంద్రమంత్రి  జారీ చేసింది , మైనింగ్ లీజ్ లైసెన్స్ మాత్రమే అని వివరించారు. నాటి ప్రభుత్వ ఉత్వర్వులను, అనంతరం తాడిచర్ల కోసం కేంద్రానికి రాసిన లేఖను ఆయన నిన్న ప్రజాభవన్ లో  విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

డెస్క్

**పింఛన్లు**

రాష్ట్రంలోని అర్హులైన   3 లక్షల మందికి ప్రభుత్వం అతిత్వరలో పింఛన్లు      అంద చేస్తుందని కార్మిక శాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు.నిన్న హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన  'ప్రజలతో ముఖాముఖి 'లో   వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు

స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ... రెండు పడకలు ఇళ్లు , పింఛన్ల కోసం విజ్ఞప్తులు అందాయని తెలిపారు. కొన్ని భూ సమస్యలలను అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడు పరిష్కరించామన్నారు.

డెస్క్

**హన్మకొండ వార్షిక ప్రణాళిక**

హన్మకొండ జిల్లాకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 17 వేల 479 కోట్ల రూపాయల వార్షిక రుణ ప్రణాళికకు ఆమోదించినట్లు కలెక్టర్ కార్యాలయం తెలిపింది. 3 లక్షల పది వేల 681 మంది కి రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. గత ఏడాదితో పోలిస్తే ఇది 1995 కోట్ల రూపాయలు అధికమని తెలిపింది. వ్యవసాయ అనుబంధ రంగాలకు 4 ,588 కోట్లు, పంట రుణాలకు 4,031 కోట్లు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 3 ,502 కోట్ల రూపాయలను కేటాయించారు.

**పీటీసీ – వరంగల్**

**సూర్యాపేట పంటల సాగు**

సూర్యాపేట జిల్లా రైతులు సంప్రదాయ వరి సాగుకే పరిమితం కాకుండా , కాలానుగుణంగా పంటల సాగు వైపు మొగ్గు చూపాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. తమ కార్యాలయంలో వ్యవసాయ , ఉద్యానవన, తదితర శాఖల అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ... ఈ ఏడాది ఎలినినో ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున , రైతులు వరికి బదులుగా తక్కువ నీటి అవసరం గల ఆరుతడి పంటలను సాగు చే యాలని తెలిపారు. అందుకోసం మండలాల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.

**పీటీసీ – నల్గొండ**

**హరీష్ రావు**

ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపునిచ్చారు. ఈరోజు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తమ క్యాంపు కార్యాలయంలో ఓటరు ఎన్యుమరేషన్ ఫామ్ నింపి బీఎల్ఓకు అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ…

**బైట్: హరీష్ రావు**

**పీటీసీ – సిద్దిపేట**

**ఉపాధి హామీ**

ఆసిఫాబాద్ జిల్లాలో వీబీ జీ రాంజి అమలుకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో గతంలో గుర్తించిన 266 పనులను 318 కు పెంచినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులను విస్తరిస్తూ మట్టిపనితో పాటు రహదారులు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు , మరమ్మ తులు , చెరువులు కాలువ లాంటివి తవ్వడం లాంటి పనులు కూడా జోడించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద పని దినాలను వంద నుంచి 125కు పెంచిందని పేర్కొన్నారు.

పీటీసీ, ఆసిఫాబాద్

**గణేష్ విగ్రహాలు**

గణపతి నవరాత్రులు సందర్భంగా విగ్రహాల పరంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా వాటి ఎత్తును గరిష్ఠంగా 15 అడుగలకే పరిమితం చేయాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ సూచించారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ్ కమిటీ సభ్యులతో ఆయన నిన్న సమావేశమయ్యారు. విగ్రహాలను తరలించే వాహనాల ఎత్తు సుమారు నాలుగు అడుగులు ఉంటుందని, రహదారులపై విద్యుత్ తీగలు 22 అడుగుల ఎత్తున ఉంటాయని, ఆ దామాషాలో విగ్రహాల ఎత్తును 15 అడుగుల లోపే పరిమితం చేయాలని సూచించారు.

డెస్క్

**వాతావరణం**

నైరుతి రుతుపవానాల ప్రభావంతో  రాష్ట్రంలో వచ్చే ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం  ఉందని వాతావరణ శాఖ తెలిపింది.   గంటకు  50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో  గాలులు వీస్తాయని పేర్కొంది.   రైతులు,  లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

డెస్క్

**యాదాద్రి**

యాదాద్రి పుణ్యక్షేత్రంలో భక్తులకు తిరుమల తరహాలో  మౌలిక సదుపాయాల కల్పనకు  కృషి చేయాలని  ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి   ఆలయ పాలకమండలికి దిశానిర్దేశం చేశారు.    ఆ దిశగా కార్యాచరణ రూపొందివచాలని నిన్న తనను కలసని పాలకమండలి సభ్యులకు సూచించారు. గత నెల  30న నియమితులైన పాలక మండలి సభ్యులు రేపు పదవీ ప్రమాణ స్వీకారం చేస్తారు.

డెస్క్